సీతకి పెళ్ళిట.

నాన్న చెప్పారు.

అమ్మ మొహం చిన్న బోయింది.

నేను నా గదిలోకి వెళ్ళి తలుపేసుకున్నాను.

ఉంటుంది. జుత్తు. ఆయన మొహం చూసాను. చూస్తున్నాను.

ఎప్పుడూ కళ్లజోడు జారిపోతూనే ఉంటుంది. జుత్తు మాత్రం - అదే మొహం మీద పడుతూనే ఉంటుంది. ఒత్తుగా ఉంటుంది జుత్తు. ఆయన జుత్తు నాకు వచ్చిందేమో -

# తరంగం

– వివిన మూర్తి

కొంత సేపు మంచం మీద దొర్లాను. గది నిండా పుస్తకాలు. లేచి, షేక్స్పియర్ నాటకం తీసుకున్నాను.

దానికీ, జీవితానికీ సంబంధం ఏముంది ?

పాఠం - జీతం - అంతే !

ఇంకా ఏదో ఉందిట - అంటారు నాన్న.

తిరిగి దాని స్థానంలో ఉంచాను. అద్దం ముందు నించున్నాను.

మొహం బానే ఉంటుంది. కళ్ళ కింద చారలు వస్తున్నాయి.

జుత్తు బారుగా, ఒత్తుగా ఉంటుంది. ఒకటీ, రెండూ - తెల్ల వెంట్రుకలున్నాయి.

ఆ మాత్రం ఎవరికయినా ఉంటాయి.

రామకృష్ణ ప్రపోజ్ చేస్తాడా ?

ఎందుకు చెయ్యాలని ఎందుకు ఆశించాలి ?

అద్దం నుంచి కదిలి టేబిల్ ముందు, కుర్చీలో కూర్చున్నాను. రాస్తున్న నోట్స్ టెక్స్ట్ పుస్తకం తెరచున్నాయి. ప్రిన్సిపాల్‌కి నోట్స్‌ల పిచ్చి, అది విద్యార్థులకి యివ్వటం కన్న, ఆయనకి చూపించటమే ముఖ్యం.

తలుపు మీద చప్పుడు. నాన్న పిలుపు.

వెళ్ళి - తలుపు తీసాను. ఏదో కరపత్రం. ఇంగ్లీషు చేసి పెట్టాలిట. ఆయన మొహం చూసాను. చూస్తున్నాను.

ఎప్పుడూ కళ్ళజోడు జారిపోతూనే ఉంటుంది. జుత్తు మాత్రం - అదే మొహం మీద పడుతూనే ఉంటుంది. ఒత్తుగా ఆడపిల్లలకి అలాంటి పోలిక వస్తుందా - అమ్మకి మాత్రం గుప్పెడు వెంట్రుకలు లేవు. చేస్తావా ?- అడుగుతున్నారు నాన్న.

ఎవరయినా నాన్న మాట కాదనగలరా ? తన కోసం బ్రతకని నాన్నమాట ! తన కోసం బ్రతకలేదా ? అయితే పెళ్ళి ఎందుకు చేసుకున్నారు? నన్నూ, రుద్రమనూ బుద్ధనూ ఎలా కన్నారు? నాన్నా, అమ్మా ఒకే మంచం మీద ఎందుకు పడుకుంటారు ?

ఎండిన అమ్మా, పండిన నాన్నా ఒక మంచం మీద పడుకునే ఊహ మీద జుగుప్స.

నాన్న వెళ్ళిపోయారు. కరపత్రంలో తలపెట్టబోయాను.

జగద్గురు ఇండస్ట్రీస్‌ట. బిస్కత్తులు చేస్తారుట. ఎక్కువ మంది స్త్రీ కార్మికులుట. కుర్ర యజమాని పెత్తనానికి వచ్చాడుట. ఒక ముసలావిడను కొట్టాడట. నా కొడుకు వయసు లేదు - నన్ను కొడతావా - అందిట. అందుకే నిన్నింకేం చెయ్యలేదు - అన్నాట్ట. క్షమార్పణ చెప్పాలిట. కూలి పెంచాలిట. మరుగు దొడ్డి కావాలిట.

ఎవరి కోసం యీ కరపత్రం ?

దీన్ని రోడ్డు మీద పంచి పెడతారు కాబోలు. సినిమా వాల్ పోస్టర్ వేపు కక్కుర్తిగా చూసే కుర్రవెధవల చేతిలో - యీ కరపత్రం పడితే ఏం చేస్తారు ?

నాన్నకి పిచ్చి.

బుద్ధకి పిచ్చి.

రామకృష్ణకి ?

అతనికే అంతే. పోతే - ముగ్గురి జండాలూ వేరు. రామకృష్ణ, పెళ్ళి చేసుకోడా ? చేసుకున్నందువల్లే నాన్న 'రివిజనిస్టా ?'

కరపత్రం యింగ్లీషులో రాయటం మొదలెట్టాను.

అమ్మ వచ్చి - కాఫీ తాగుతావా - అంది నాన్నకి పెడుతోందిట. కావాలంటే నాకూ పెడుతుందిట. ఏం? నీకు కాఫీ కావాలా - అని అడగొచ్చు గదా ! సరేనని నేనంటే - నాన్నకి కూడా కావాలేమో కనుక్కోవచ్చు గదా ! - ఇది కన్వీనియన్, కాదు. అమ్మ మౌనంగా, మానసికంగా నాన్నకి యిస్తున్న ప్రాధాన్యత. దీన్ని చూడొచ్చు. చూపించటం సాధ్యం కాదు. చూపించినా ఒప్పించటం అసాధ్యం.

'అక్కర్లేదు -' అన్నాను.

'బళ్ళో పాఠాలు చెప్పావు - బస్సుల్లో పడి వచ్చావు - నువ్వూ అలసిపోయావు గదా - తాగమ్మ -' అంది.

అమ్మ వేపు చూసాను.

అమ్మ పొట్టి. బుగ్గలు నున్నగా ఉండేవి - నిండుగా ఉండేది - అర్చుకుపోయింది. ఏమయింది ? - చట్టున అమ్మని చుట్టుకున్నాను. అమ్మకి యిట్టే కళ్ళనీళ్ళు వస్తాయి. నాకు రావు. నాన్న నా నుంచి పీకేసుకున్నవి కన్నీళ్ళు. కన్నీళ్ళు చూసి కరిగిపోయి, అవి రాకుండా ఉండటానికి చిటికెలో కోరినదల్లా తెచ్చి యిచ్చే రకం కాదు నాన్న.

ఎదుటి వారి కన్నీళ్ళు తుడవటానికి నీ జీవితాన్ని ఖర్చు పెట్టు - కన్నీళ్ళు పెట్టుకోటానికి క్షణం కూడా ఖర్చుపెట్టకు - అంటాడు నాన్న. అదీ నాన్న. నాన్న అంటే పని. నాన్న అంటే ఆలోచన. నాన్న అంటే నడక. నాన్న అంటే నడత.

'ఎందుకే ఏడుపు ? ' అన్నాను.

తలతిప్పి, గది అవతల ఉన్న నాన్నకి వినపడకూడదని, గుసగుసగా అంది అమ్మ - 'సీతకి పెళ్ళిట'. 'నువ్వు పెద్ద మనిషయినప్పుడు అది పుట్టింది'. 'దాన్ని నువ్వు ఎత్తుకుని మోసావు'

అమ్మని నేను ఏనాడూ మాట్లాడనిచ్చే దాన్ని కాదు.

రుద్రమ నన్ను మించిపోయింది.

ఇంట్లో - మనసు విప్పుకోటానికి -

అమ్మకు తోడు లేదు.

అది గమనించానో - నేను వీగి పోయానో - ఈ మధ్య అమ్మ మాట్లాడుతోంది. నేను వింటున్నాను.

'అయితే - కాఫీ వద్దంటావా ఝాన్సీ -' అంది, చటుక్కున లేచి.

నాన్న గుర్తొచ్చినట్టున్నారు. మధ్యాహ్నం ఏమన్నా తిన్నాడో లేదో - అనుకుని ఉంటుంది.

'తాగుతాను -' అన్నాను.

వెళ్ళిపోయింది. తలుపు జారేసింది.

నువ్వెందుకు ప్రపోజ్ చెయ్యగూడదూ

అమ్మ మాట్లాడుతుండగా కాగితం మీద రాసిన అక్షరాలు.

పెన్ను మూసి, వాచి చూసుకున్నాను. ఏడు అవటాన్కి పదిహేను నిముషాలుంది. ఆఫీసులో దొరుకుతాడు. లేచి, అద్దం ముందు నిలబడి పైపైన తల దువ్వుకున్నాను. బయలుదేరాను.

కాఫీ తాగి వెళ్ళు - అమ్మ అరుస్తోంది.

నాన్న నేల మీద కూర్చుని పోస్టరు ఏదో చేస్తున్నాడు. బిగించిన పిడికెలినెత్తి, స్త్రీ పురుషులు కలిసి నడుస్తున్న దృశ్యం వేస్తున్నారు.

రామకృష్ణా, అయనా, బుద్ధా కలిసి నడవలేరు.

ప్రాణాలు అర్పించిన వాళ్ళని కూడా కనీసం కలిసి గౌరవించుకోలేరు.

ప్రపంచంలో స్త్రీలూ, పురుషులూ కలిసి నడవాలి - సోషలిజం సాధించాలి - అదీ నాన్న ఆశ.

బయట చల్లగా ఉంది. వెన్నెల తెలియటం లేదు గానీ ఆకాశంలో చంద్రుడు నిండుగా ఉన్నాడు. జనం, జనం. షాపుల నిండా జనం. హోటళ్ళ నిండా జనం. క్లినిక్‌ల ముందు, స్కూటర్ గారేజ్‌ల ముందు జనం. ఆటోలు, స్కూటర్లు, బస్సులు పది అడుగులు వడి వడిగే వేయనివ్వటం లేదు. టెలిఫోన్ బంక్ ముందు జనం. ఏడు అవటం కోసం చూస్తున్నారు. లోకల్‌కాల్ అంటే పురుగుని చూసినట్టు చూస్తాడు.

కార్నర్ షాప్‌కి నడిచాను. డయల్ చేస్తూంటే గుండె చప్పుడు వినిపిస్తోంది. మూడోసారి దొరికింది కనక్షన్. ఇప్పుడే వెళ్ళిపోయాడు - అంటున్నారు ఆఫీసు వాళ్ళు.

రిలీఫ్ ... నిస్పృహ ... ఉవ్వెత్తున.

ఇంటికి చేరాను. కాఫీ తాగలేదని అమ్మ విసుగుతోంది.

నాన్న టేబిల్ మీద కాగితాన్ని చూస్తున్నారు.

" - ఆరంభించావన్న మాట - మా నాన్నగారి యింగ్లీషు అద్భుతంగా ఉండేది. తన కేసు తను వాదించకుంటూంటే జడ్జి - నీ యింగ్లీషు కోసమైనా నీకు శిక్ష తగ్గించాలి -



అన్నాట్ట. నీకు ఆయన ఇంగ్లీషు వచ్చింది -" అంటున్నారు నాన్న.

జన్మలనీ, జన్మాంత సంస్కారాలనీ నమ్మడు. వాళ్ళ నాన్న గారి ఇంగ్లీషు నాకు వచ్చిందని నమ్ముతారు. ఇంగ్లీషు వాడి రాజనీతిని అసహ్యించుకుంటారు - వాడి యింగ్లీషుని ప్రేమిస్తారు. వాళ్ళ నాన్న లాగే -

'ఇదేంటమ్మా - ఝూన్సీ - యీ వాక్యం ఎక్కడుంది కరపత్రంలో - ?' అంటున్నారు. అని, నా సమాధానం కోసం చూడలేదు. తను తెచ్చిన కరపత్రంలో వెదుక్కుంటున్నాడు.

'అందులో లేదు లెండి - నేను పూర్తి చేసి యిస్తాను -' అని కరపత్రం తీసుకున్నాను. ఒక్క సెకను ఆగి, ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయారు.

అమ్మ కాఫీ పట్టుకొచ్చింది. తను కూడా తెచ్చుకుంది. ఆశ్చర్యం కలిగింది.

'-కాఫీ తాగుతున్నావా ?-' అని అడిగాను.

నాకు చల్లారిన కాఫీ వెచ్చబెడితే నచ్చదుట. తాగలేనుట. పారబోయటం యిష్టం లేక తను తాగేస్తోంది. నాకు వేరేగా తయారు చేసింది.

అమ్మలా ఉంటాడా మొగుడు ?

అసాధ్యం. అసంభవం.

మరెందుకు మొగుడు ?

కాఫీ రిలీఫ్‌నిస్తోంది. ఏదో శక్తిని యిస్తోంది.

నాకూ, బుద్ధకీ కాఫీ యిష్టం. వాడికి నచ్చేది నాకు నచ్చదు. నాకు నచ్చేది వాడికి నచ్చదు. అమ్మ వేరే వేరేగా కలిపేది. మీగడ తొరక కనపడితే తాగేవాడు కాదు బుద్ధ.

బుద్ధకి కాఫీ దొరుకుతుందా యిప్పుడు?

ఎలా ఉన్నాడో ! ఎక్కడున్నాడో ! అడవుల్లో టీ దొరుకుతుందిట. కాఫీ దొరకదుట. కాఫీకీ, టీకీ మధ్య క్లాస్ డిఫరెన్స్ ఉందిట - బుద్ధ ఎప్పుడూ సీరియస్ కాదు. నవ్వుతూ, తుళ్ళుతూ ఉండేవాడు.

"మీ యిద్దరూ నక్సలైట్స్‌లో కలిసి పోవాలని 'ఝా'న్సీ, రుద్రమ - అన్నాడు. నేను బుద్ధిగా ఉండి, మహా అయితే జ్ఞానం సంపాదించుకోమని, బుద్ధుడని పేరు పెట్టాడు నాన్న. కబుర్లు ఎన్ని చెప్పినా, మగ పిల్లలంటేనే మక్కువ ఎక్కువ" - అనే వాడు.

"నాన్నకి చదువులో మార్పు వచ్చేవి కావు. అందుకే - మార్పు - యిష్టం -" అనేవాడు.

ఒకసారి వాడి కంటికి దెబ్బ తగిలింది. " - ఫర్లేదులే - మగాడిని గదా - పెళ్ళికి ఢోకా ఉండదు - బెంగపడక -" అన్నాడు అమ్మతో.

వెళ్ళిపోయేముందు నాన్నతో - "నువ్వు రివిజనిస్టువి. కాంగ్రెస్ వాళ్ళు డబ్బులు పోసి ఓట్లు కొనుక్కుంటారు. మీరు వెనకటి త్యాగాలు చూపించి, ఓట్లు అడుక్కుంటారు -" అన్నాడు.

రామకృష్ణ నా మీద మాత్రం సింపతీ చూపించాడు.

అమ్మ కొంతకాలం బెంగని బయట పెట్టుకుంది. ఆ తర్వాత దానిని లోపల పెట్టుకుంది.

నాన్నలో వచ్చిన మార్పల్లా పని ఎక్కువ చేయటం. బొమ్మలలో కృషి చేస్తే గొప్ప సృజనాత్మక కళాకారుడయే వారు నాన్న. ఆయన బొమ్మలలో - రేఖలలో - గొప్ప ఉద్వేగం ద్యోతకమయేది. బుద్ధదూరం అయాక అదేదేఓ దూరం అయినట్లనిపించేది.

అమ్మ నా కాఫీ కప్పుతో వెళ్ళిపోయింది.

కర పత్రం పని పూర్తి చేసాను.

ఇవ్వటానికి వెళ్ళాను.

నాన్న నేల మీద చతికిల బడి, గోడకి జారబడి, బీడీ కాలుస్తున్నాడు. ఎదురుగా నున్న, వేస్తున్న బొమ్మ మీద రంగు ఒలికిపోయి ఉంది. కలిసి బిగించిన పిడికిలి రంగులో అలుక్కు పోయి వికృతంగా ఉంది.

కాగితం నాన్న చేతికి అందించాను.

దాన్ని తీసుకుని, జేబులో పెట్టు కున్నారు.

"పనేమయినా ఉందా ?" అన్నారు.

కూర్చున్నాను.

"గైడ్ గుర్తుందా ?"

దేవానంద్ అందం, వహీదా ఉత్సాహం గుర్తొచ్చాయి. వారి జంట అందం గుర్తొచ్చింది.

'పారిపోదామనుకున్నాడు. పారిపోలేక పోయాడు. ఇమేజ్ నించి బయట పడటమే కష్టం. అలవాటు నుంచి .. జీవిత విధానం నుంచి ...

నాన్న ఏంటో మాట్లాడుతున్నాడు. మనసులో ఏదో ఉంది. పైకి మరేదో వస్తోంది. రెండూ కలపాలని ప్రయత్నం. రెండూ కలవాలని ఆశ.

నాన్న యింట్లో మాట్లాడకపోతేనే బాగుంటాడు.

స్టేజి మీద మాట్లాడితేనే బాగుంటాడు.

స్నేహితులతో చర్చల్లో మరీ బాగుంటాడు.

'సీత పెళ్ళికి ముహూర్తం నిశ్చ యించారా !'

'వస్తాడు గదా మీ మామయ్య - తెలు స్తుందిలే -' అంటూ పాడయిన బొమ్మని నలిపి, చెత్త బుట్టలో వేసారు.

గుండె గిలగిలలాడింది.

మాట మళ్ళించాలనే నా ఉద్దేశ్యం.

కాని ....

అడిగితే అడిగాను. మనసులో ఏదో పెట్టుకుని అడిగానా ? అంత సిగ్గుమాలిలేను.

> నిర్వ్యాజమైన స్నేహం వుంటేనే గానీ, స్వచ్ఛమైన హృదయాలు వుంటేనే గాని, మధురమైన లేఖలు పుట్టవు.
>
> – చలం

## చెంపలు లేని మహాత్ముడు

– పైడి తెరేష్ బాబు

వాడు పుట్టడం ఖాయం
అయితే - పుట్టేవాడు మహాత్ముడేనంటారా ?
పూల్లమీద నమ్మకం చచ్చిన బురద
పిడికిళ్లను పూస్తున్న నేపధ్యంలో
అణచివేతల్లోంచి అహింసావాదులు వస్తారంటారా ?
ప్చ్!
వెలివేతల్లోంచి వెలితిపేగుల్లోంచి
రెండోసారికూడా ఏసుప్రభువులే వస్తారనుకోవడం పొరపాటు
సీసం పోతల్లోంచి మలం కుక్కుళ్లలోంచి
పిప్పికండల్లోంచి పీతిరికంపుల్లోంచి
మహాత్ములు పుట్టుకురావడం మన సంస్కృతి భరించగల్దా అసలు.
ఏమో
మాకివాళ రొటీన్ మహాత్ములక్కరలేదు.
దొంగసంస్కర్తలు, నంగిరిపింగిరి దేశోద్ధారకులు.
పిళ్లులేని సుత్తులు కొడవళ్లూ,
రబ్బరు గొడ్డలి ఖండింపులు
ఏవీ అక్కరలేదక్కర్లే దక్కర్లేదు
పుట్టబోయేవాడొక్కడు చాలుమాకు
మాకు మల్లేనే -
వాడి పంచేంద్రియాలను గంధకమయం చేస్తారేమో చూడండి
వాడి బతుకులోనూ బ్రహ్మజెముళ్లు మొలిపిస్తారేమో చూడండి
మీ సీసం మీమీదే జల్లులాపడేలా
మీ మలం మీమీదే చిందిపడేలా
మీ ఉమ్మిముంతల్ని మీ కొండనాలికల మీదే బద్దలు కొడుతూ
ఒళ్లంతా పిడికిలై పుడతాడు.
వాడి పుట్టుక ఒక తిరునాళ్లవుతుంది
పిడికిళ్ల తిరునాళ్లలో -
కొత్త మేనిఫెస్టోలు, కొత్త పాళీలు, స్వప్న సాక్షాత్కారాలే వుంటాయి.
మీ పెదాల మీద పేరుకు పోయిన
మీ తాతముత్తాతల నాటి సంబోధనల్ని
ఒరేల్ని ఒసేల్ని నిరసిస్తాడు.
మీ పట్ల ప్రకటించడానికి వాడికి మిగిలిందా నిరసన ఒక్కటే మరి.
చూడ్డానికి మాత్రం
ఓ క్రీస్తులా ఓ బుద్ధుల్లా ఓ అంబేద్కర్లానే వుంటాడు
వాళ్లకూ వీడికీ ఒక్కటే తేడా -
మీరు కోపంతో చెయ్యెత్తినప్పుడు
చూసేందుకు వీడికి చెంపలుండవ్
ఒక్క బిగించిన పిడికిళ్లు తప్ప.

అది అర్థం చేసుకోవాలి. చేసుకోటం లేదు.

గదిలోకి వచ్చి మంచం మీద పడుకున్నాను.

మండిపోతోంది మనసు.

షోకేసులో బొమ్మల్లా తయారు చేస్తారుట తల్లిదండ్రులు. అది కేపిటలిస్టు సమాజ ఫలితంట. తప్పు పడతారు గదా దాన్ని ! తనేం చేసారు

మమ్మల్ని ?

కూటి కోసం కూలి కోసం

పట్టణంలో బ్రదుకుదామని ...

అదీ మాకు జోలపాట. అదీ మాకు తొలిపాట.

అడిగితే - ఏముంది ?

అడిగే వరకూ ఉన్న అడ్డు కాస్తా పోతుంది !

రామకృష్ణను అడిగెయ్యలేదు.

ఆడదానికి అడిగే హక్కు లేదు. సూచించవచ్చు. నీ యిష్టాలూ నా యిష్టాలూ ఒకటే - అనొచ్చు. అలా ఎన్నయినా అనవచ్చు. కాని - అడగకూడదు. ఫ్యూడల్ పెంపకంలోనూ అడగకూడదు. లాభాల సమాజంలోనూ అడగకూడదు. భావాల వాళ్ళు మాత్రం .. ?? అసలు అడగకూడదు.

అడిగే హక్కు మగాడిదే !

ఆడదాని బ్రతుకంతా నటనే !

యిష్టం, ప్రేమ, కష్టం, కన్నీళ్ళు అంతా .. సమస్తం. విలోమ ప్రదర్శనే !

లైటు వేసి భోజనానికి పిలిచింది అమ్మ.

లేచి; వెళ్ళాను.

నాన్న లేరు.

“ఎక్కడికెళ్ళారు? భోం చేసారా ?”

తెలియదుట. చెయ్యలేదుట.

బంగారాలు, యిళ్ళు, ఆస్తి సంపాదన చెయ్యని నాన్న నించి అమ్మ ఏనాడూ దూరం కాలేదు.

బుద్ధ వెళ్ళిపోయాక కూడా. అమ్మ దూరం కాలేదు.

కాని, యిప్పుడు .. ? యీ రోజు .. ?

‘నాన్న రానీ - వచ్చాక తిందాం -”

‘రుద్రమ రాదు. ఏదో పల్లెటూరు వెళుతుందిట. రేపు హెల్త్‌కాంప్‌ట’ అమ్మ నాన్న గురించి మాట్లాట్టం లేదు.

వాళ్ళ మధ్య ప్రేమ పోయిందా ? అయితే - ఒకే మంచం మీద ఎలా పడుకుంటారు ?

నాన్నని ప్రేమించకుండా ఉండటం ఎలా సాధ్యం ?- తన కోసం తను బ్రతకని నాన్నని !!

రామకృష్ణని ప్రేమించకుండా ఎలా ?

రామకృష్ణని సంపాదించుకోకుండా ఎలా! సంపాదించుకోడం ఎలా ?

చిత్తు బుట్టలో కాగితాన్ని తీసుకున్నాను. సరిచేసాను.

అల్లుక్కున్న స్త్రీ పురుషులు కలిసి బిగిసిన పిడికిలి .. మరింత కలిసి బిగుస్తున్నట్లు ..

మరో కాగితం మీద దాన్ని చిత్రించ సాగాను.